డిజిటల్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్

పెద్దపల్లి అక్టోబర్7: జిల్లాలో ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలెట్ ప్రాజెక్టును పకడ్బందీగా నిర్వహించాలని సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్ సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీతో కలిసి ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన ప్రాంతాలు, పైలెట్ ప్రాజెక్టు సర్వే నిర్వహణకు రూపొందించిన బృందాలు, ఇప్పటివరకు చేసిన సర్వే వివరాలు, ఎదురవుతున్న సవాళ్లు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో సర్వే కట్టుదిట్టంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు ఫలితాల ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే చేయనున్నట్లు సీఎం ఓఎస్డీ తెలిపారు. సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, జడ్పీ సీఈవో నరేందర్, డీపీవో వీర బుచయ్య పాల్గొన్నారు.

మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

పెద్దపల్లి, అక్టోబర్7: గ్రామపంచాయతీ సిబ్బందికి వేతన బకాయిలు విడుదల చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీపెల్లి రవీందర్ మాట్లాడారు. కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని గుర్తు చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీకి వినతి పత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాజా, సభ్యులు ఇరుగురాల లచ్చ య్య, తీట్ల శ్రీనివాస్, జంగవెళ్లి నరేష్, లక్ష్మణ్, అశోక్, ఆకుల రాజయ్య, ప్రేమ్ కుమార్, పైడిపల్లి నాగయ్య, నరేష్, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి

రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

మంథని :చేప పిల్లలను వదులుతున్న రాష్ట్ర మత్స్యశాఖ కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్

మంథని, అక్టోబర్ 7: రాష్ట్రంలోని మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని తమ్మ చెరువులో ఉచితంగా చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో వెలుగులు నింపడమే తమ లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమాదేవి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య,కౌన్సిలర్లు కాయితి సమయ్య, చొప్పకట్ల హనుమంతు, జిల్లా డైరెక్టర్ పోతరవేన క్రాంతి కుమార్, మంథని మత్స్య సహకార సంఘం కార్యదర్శి గుండా రాజు, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు అంకరి కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి భాస్కర్, మత్స్య కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సాయికుమార్‌కు సన్మానం..

స్థానిక తమ్మచెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమానికి హాజరైన మత్స్య శాఖ రాష్ట్ర చైర్మన్ సాయి కుమార్‌ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా సన్మానించారు. గంగపుత్ర సంఘం అధ్యక్షుడు అంకరి కుమార్, మాదరవేన లక్ష్మణ్, అంకరి శివ, మురళి, అంబటి గట్టయ్య, అటికేటి నరేశ్, అంకరి లింగయ్య, రానవేన చరణ్ పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లల పంపిణీ

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 7: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లలను రామగుండంలోని పెద్ద చెరువులో వదిలారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ , టీకాఫ్ చైర్మన్ సాయికుమార్‌తో కలిసి చెరువులో చేప పిల్లలను వదిలారు. ఇక్కడ మత్స్య శాఖ అధికారులు డీడీ కదీర్, డీఎఫ్ఓ భాస్కర్, ఫీల్డ్ ఆఫీసర్ రవి, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య, ఉపాధ్యక్షుడు సారయ్య, డైరెక్టర్లు సుజాత, శ్రీకాంత్, పలువురు మున్సిపల్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

బతుకమ్మ ఆడుతున్న వైద్య సిబ్బంది

ప్రభుత్వ దవాఖానలో బతుకమ్మ సంబరాలు

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్07 : కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ దవాఖాన లో సోమవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. డాక్టర్ మహేందర్, శ్రీనివాస్, సీహెచ్‌వో సరస్వతి, పీహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, హెచ్ఈవో వినీత్ శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్లు సరోజన, నీరజ, ఏఎన్ఎంలు, , సిబ్బంది ఉన్నారు.

జయ్యారం ఉన్నత పాఠశాలలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

జయ్యారంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పాలకుర్తి, అక్టోబర్7: పాలకుర్తి మండలం జయ్యారం ప్రభుత్వ ఉన్నతపాఠశాల 2003-04 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం పాఠశాల ఆవరణలో జరిగింది. పదవతరగతి పూర్తి అయి 10 సంవత్సరాలు కావడంతో పూర్వ విద్యార్థులు అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి తీపి గుర్తులను జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

ఎల్ ఆర్ఎస్ త్వరితగతిన పూర్తి చేయాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి అక్టోబర్7: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలన ప్రక్రియ తర్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీతో కలిసి ఎల్ ఆర్ఎస్ దరఖాస్తులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలు, కార్పొరేషన్ పరిధిలో వచ్చిన ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లే ఔట్ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీపీవో వీర బుచ్చయ్య, టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్చరీని ప్రదర్శిస్తున్న క్రీడాకారిణి అర్చన

ప్రజావాణికి 14 ఫిర్యాదులు..

ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామ్ ప్రసాద్ లాల్, అరుణశ్రీతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజావాణికి14 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

క్రీడాకారులకు తోడ్పాటునందిస్తాం

జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో ఆర్చరీ క్రీడాకారిణి జీ అర్చనకు కాంపౌండ్ బో అందజేశారు. ముత్తారం మండలం కాసర్ల గడ్డ గ్రామానికి చెందిన జీ అర్చన గతేడాది జరిగిన జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో ప్రతిభ కనబరిచి క్రీడా కోటాలో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. ఈ మేరకు ఆర్చరీ కాంపౌండ్ బో కావాలని కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోగా, రూ.1, 25, 328 మంజూరు చేశారు. కాంపౌండ్ బో కొనుగోలు చేసి అందజేశారు. భవిష్యత్తులో గొప్ప క్రీడాకారిణీగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఇక్కడ డీవైఎస్‌వో సురేశ్ పాల్గొన్నారు.

జీఎంలతో ఉద్యోగులు

వృతి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 7 : సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతలో ప్రధాన భూమిక పోషించే ఫస్ట్ క్లాస్ మైన్ మేనేజర్లు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ సూచించారు. సోమవారం నిమ్ అతిథి గృహంలో ఫస్ట్ క్లాస్ మైన్ మేనేజర్లకు 21 రోజుల స్ట్రక్చర్ ట్రైనింగ్ తరగతులను జీఎం హెచ్ఆర్‌డీ వీ కృష్ణయ్య, కార్పొరేట్ ఐఅండ్‌పీఎం జీఎం ఎ. రవికుమార్‌లతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. 21రోజుల పాటు జరిగే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో ప్రజంటేషన్స్ సిల్క్స్‌పై పీపీటీ అసైన్‌మెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్పత్తి సమయంలో తీసుకోవాల్సిన రక్షణ సూత్రాల అమలు, పని విధానాలు అంశాలపై ప్రజంటేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీజీఎం ఎస్‌డీజే హుస్సేనీ, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

మాట్లాడుతున్న మంథని కోర్టు జడ్జి స్వాతి గౌడ్

రామగిరి, అక్టోబర్ 7 : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంథని కోర్టు జడ్జి స్వాతి గౌడ్ అన్నారు. బేగంపేటలో మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భగా జడ్జి మాట్లాడారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చట్టాలున్నాయన్నారు. మంథని సీఐ బీ రాజు గౌడ్, రామగిరి ఎస్సై చంద్రకుమార్, న్యాయవాది రఘోత్తంరెడ్డి పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయెల్ మారణకాండ ఆపాలి

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 7: పాలస్తీనాపై దేశంపైన ఇజ్రాయెల్ చేస్తున్న మారణకాండ ఆపాలని సీపీఎం జిల్లా సహాయ కార్యదర్శి ఎరవెల్లి మ్యుతంరావు విజ్ఞప్తి చేశారు. ఇజ్రాయెల్ దాడులను నిరసిస్తూ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట సోమవారం నిరసన చేపట్టారు. ఇక్కడ నాయకులు కల్లెపల్లి అశోక్, సీపెల్లి రవీందర్, మోదుంపల్లి శ్రావణ్, నవీన్, లచ్చయ్య, శ్రీనివాస్, రాజయ్య, నరేశ్ పాల్గొన్నారు.

గోదావరిఖని, అక్టోబర్ 7: పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను నిరసిస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే రాజన్న, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ డిమాండ్ చేశారు. గోదావరిఖని పైలాన్ చౌరస్తాలో నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఇక్కడ నాయకులు ఈ నరేశ్, బీ అశోక్, చిలుక శంకర్, కే లింగమూర్తి, ఎడ్ల రవికుమార్, సమ్మెట తిరుపతి, కే ఎల్లయ్య, ఈ మంగ, ఎన్‌సీ బాబు, టీ రాజా కొమురయ్య, ఆర్ రాయమల్లు, నర్సయ్య, కాంపెల్లి మల్లేశ్, శ్రీకాంత్, టీ సంపత్ ఉన్నారు.

మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్7: ఉద్యోగ నియామకంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తున్నదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ ఆరోపించారు. కాల్వశ్రీరాంపూర్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపడతామని, ఆర్డినెన్స్ తీసుకు వస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వైఖరికి నిరసనగా ఈనెల 9న జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. మాదిగలు, మాదిగ ఉప కులాల విద్యార్థి విభాగం నాయకులు నిరసన ప్రదర్శనలో పాల్గొనాలని కోరారు. ఇక్కడ నాయకులు సాగర్, వివేక్, శంకర్, సదానందం, స్వామి, సదానందం తదితరులు ఉన్నారు.

మంద కృష్ణమాదిగ ఉద్యమానికి మద్దతు

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 7: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చేస్తున్న ఉద్యమానికి మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ మద్దతు ప్రకటించారు. సోమవారం ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో మాదిగలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకొవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, డిమాండ్ చేశారు.

గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటన

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 7: మండలంలోని మూలసాల, రాగినేడు గ్రామాల్లో కేంద్ర బృందం సోమవారం పర్యటించింది. పలు పథకాల అమలు తీరును సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ బృందం సభ్యులకు మూలసాలలో ఎంపీడీవో శ్రీధర్, ఎంపీవో ఎండీ ఫయాజ్ అలీ, కార్యదర్శి వెంకన్న నాయక్, జేఈ రాజయ్య తదితరులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేసి పిదప నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో రమేశ్ బాబు, ఏపీఎం దివ్య, టెక్నికల్ అసిస్టెంట్ దివ్య, కార్యదర్శులు వెంకన్ననాయక్, కె.సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

సుల్తానాబాద్ : శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న విజయరమణారావు

సుల్తానాబాద్, అక్టోబర్ 7 : పట్టణ సుందరీకరణ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పట్టణంలో పలు వార్డులో రూ. 2.29 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే చింతకుంట విజయమరమణారావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నదని తెలిపారు. సుల్తానాబాద్ ఉర చెరువు అభివృద్ధికి రూ. 11 కోట్లతో ప్రతిపాదనలు పంపామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతకృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు మినుపాల ప్రకాష్‌రావు, అంతటి అన్నయ్యగౌడ్, సాయిరి మహేందర్, దన్నాయక్ దామోదర్‌రావు, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్యగౌడ్, కుమార్ కిషోర్, ముస్త్యాల రవీందర్ మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులున్నారు.

పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 7: పెద్దపల్లి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. రంగంపల్లి 11వ, వార్డులో టీఎఫ్ఐడీపీ నిధులు రూ. 91లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇక్కడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, కౌన్సిలర్లు బొంకూరి భాగ్య లక్ష్మి, పూదరి చంద్రశేఖర్, భూతగడ్డ సంపత్, నూగిల్ల మల్లయ్య, నాయకులు రవికుమార్, సురేందర్, ఓదెలు యాదవ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

డిస్పెన్సరీలో మెరుగైన వైద్య సేవలు

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 7 : సింగరేణి యాజమాన్యం డిస్పెన్సరీలను ఆధునీకరించి మెరుగైన వైద్య సేవలనందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని ఆర్జీ-2 ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ అన్నారు. సెక్టార్-3 డిస్పెన్సరీలో నిర్మించిన 10పడకల క్యాజువాలిటీ బ్లాకును గోదావరిఖని ఏరియా దవాఖాన ఏసీవోఎంవో డాక్టర్ కిరణ్ రాజ్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతోపాటు కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం ప్రత్యేక నిధులను సమకూరుస్తుందన్నారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం కార్యదర్శి జీగురు రవీందర్, అధికారుల సంఘం ప్రతినిధి సుగుణాకర్, డాక్టర్ మహిపాల్, అధికారులు ధనుంజయ్, డాక్టరు వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జూలపల్లి : దారబోయిన నరసింహం యాదవ్‌ను సన్మానిస్తున్న దీక్షాపరులు

దుర్గామాత మండపాల్లో హోమం, అన్నదానం

ముత్తారం, అక్టోబర్ 7: దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో అమ్మవారికి భక్తులు పూజలు చేశారు. సోమవారం చండీమాత అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఖమ్మంపల్లిలో లీడర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో హోమం, అన్నదానం నిర్వహించారు.

రామగిరి, అక్టోబర్ 7 : బేగంపేటలో పెద్దమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో అన్నదానం నిర్వహించారు. గోదావరిఖనికి చెందిన భక్తుడు గౌరీశంకర్‌ను సన్మానించారు.

కమాన్‌పూర్, అక్టోబర్ 7: మండల కేంద్రంలో ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా యువసేన ప్రథమ అధ్యక్షుడు గన్నవరపు రవి-శ్రీదేవి దంపతులు ప్రత్యేకంగా సిరా ప్రసాదంతో అమ్మవారి ప్రతిబింబాన్ని రూపొందించారు. దశాబ్ది వేడుకల శుభాకాంక్షలు తెలియ జేస్తూ అమ్మవారి చిత్రాన్ని రూపొందించారు.

ఎలిగేడు,అక్టోబర్7:ఎలిగేడు,ధూళికట్ట, ముప్పిరితోటలో నెలకొల్పిన దర్గామాత దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఐదో రోజు మహాచండీదేవిగా దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

జూలపల్లి, అక్టోబర్ 7 : జూలపల్లి, అబ్బాపూర్, కాచాపూర్, వడ్కాపూర్, తేలుకుంట, కుమ్మరికుంటలో దేవి శరన్నవరాత్రోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. చీమలపేటలో దుర్గామాతను సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు దారబోయిన నరసింహంయాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు కుంకుమ పూజ, అన్నప్రసాదం వితరణ కోసం రూ. 5,116 నగదు అందజేశారు. నరసింహంకు ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి సన్మానించారు. జూలపల్లిలో సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్ దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారు మహాచండి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమించినట్లు అర్చకులు ఉద్దండ నవీన్‌కుమార్ తెలిపారు. ఇక్కడ నాయకులు లెక్కల వజ్రారెడ్డి, అందె శివప్రసాద్, భవాణి సింగ్, కొండ రాంప్రసాద్, సురేశ్, కిశోర్, తొంటి బుచ్చయ్య, ఉత్తర్ల సమ్మయ్య, అడువాల తిరుపతి పాల్గొన్నారు.

ధర్మారం,అక్టోబర్6: ఎర్రగుంటపల్లి శివారులోని పరివార సమేత శ్రీ దుర్గాభవాని ఆలయంలో ఆదివారం కుంకుమ పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయంలో శ్రీ దుర్గా భవానిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ఆలయం తరపున తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 7 : మహిళలు, విద్యార్థినులకు రక్షణ కల్పించేందుకు షీ టీమ్స్ నిరంతరం పని చేస్తున్నాయని పెద్దపల్లి షీ టీమ్ కానిస్టేబుల్ స్నేహలత అన్నారు. షీ టీమ్ ఇన్‌చార్జి ఏఎస్ఐ మల్లన్న ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ట్రినిటీ కళాశాల ఆవరణలో మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధిస్తే నిర్భయంగా 6303923700 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. బస్టాండ్, ప్రధాన చౌరస్తాల్లో షీ బృందాల నిఘా ఉంటుందని అన్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు వెంటనే సమాచారం అందించాలని, సిబ్బంది నరేశ్, మహిళలు ఉన్నారు.

మాట్లాడుతున్న షీ టీమ్ కానిస్టేబుల్ స్నేహలత

ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజా వేదిక

జూలపల్లి, అక్టోబర్ 7 : జూలపల్లిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం 15వ విడుత ఈజీఎస్ సామాజిక తనిఖీ మండలస్థాయి ప్రజా వేదిక నిర్వహించారు. మండలంలో 1 ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 మధ్య కాలంలో రూ. మూడున్నర కోట్ల నిధులు వెచ్చించి ఉపాధి హామీ, పంచాయతీ రాజ్ శాఖలు కలిసి అభివృద్ధి పనులు చేపట్టాయి. ఆయా గ్రామాల్లో ఖర్చు చేసిన నిధులు, పనుల వివరాలు వెల్లడించారు. పనులు సమీక్షించిన అధికారులు అవకతవకలు గుర్తించి రూ. 2,500 జరిమాన విధించారు. చిన్న చిన్న తప్పులు మినహా ఈజీఎస్ పనులు పారదర్శకంగా నిర్వహించారని డిప్యూటీ సీఈవో సంధ్యారాణి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీపీవో కొమురయ్య, ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్‌రెడ్డి, ఏఈ రాజ్ కుమార్, అంబుడ్స్‌మెన్ శరత్‌కుమార్, ఏపీడీ సత్యనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ గణేశ్, ఎస్‌టీఎం వేణు, ఎస్సార్పీ తిరుపతి, జేక్యూసీ హరికృష్ణ, ఏపీవో సదానందం, జేఈ మల్లయ్య, టీఏ శ్రీకర్, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, డీఆర్పీలు పాల్గొన్నారు.

సాయం అందజేత

ధర్మారం,అక్టోబర్7: చామనపల్లికి చెందిన సుందరగిరి వినయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల కోసం సాయం అందించాలని కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ దామోదర్ యాదవ్‌కు విన్నవించారు. స్పందించిన దామోదర్ యాదవ్ తన చిన్న కూతురు ధాత్రి పుట్టినరోజు సందర్భంగా రూ.10 వేలు సాయం పంపించారు. ఫౌండేషన్ ఇన్‌చార్జి వేల్పుల నాగరాజు సోమవారం దవాఖానకు వెళ్లి బాధిత కుటుంబానికి డబ్బులు అందజేశారు. దామోదర్ యాదవ్‌కు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

ధర్మారం,అక్టోబర్7: బతుకమ్మ వేడుకలకు గ్రామాల్లో ఏర్పాట్లు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో పాటు ఈ -పంచాయతీ ఆపరేటర్లు,కారోబార్లతో సమావేశమయ్యారు. ఈ నెల 10న బతుకమ్మ వేడుకలు ఉన్నందున చెరువులు,కుంటలు, జలాశయాల వద్ద ఏర్పాట్లు చేయాలని సూచించారు. పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో డీఎల్పీవో వేణు గోపాల్,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీవో రమేశ్ పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 7: కొత్తపల్లిలో సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను ఎంపీడీవో శ్రీధర్ పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో ఎండీ ఫయాజ్ అలీ, కార్యదర్శి సురేందర్‌రావు, బిల్ కలెక్టర్ రమేశ్, అనిల్ పాల్గొన్నారు.

10గంటల్లోపే బతుకమ్మ ఆడడం శ్రేయస్కరం

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 7: బతుకమ్మను మహిళలు ప్రదోష కాలంలో ప్రారంభించుకోని సూర్యాస్తమయం రెండో లగ్నంలో రాత్రి 10గంటల్లో బతుకమ్మ ఆడడం శ్రేయస్కరమని పండితులు పేర్కొన్నట్లు పెద్దపల్లి జిల్లా అర్చక పురోహిత సంఘం అధ్యక్షుడు వొజ్జల వెంకటేశ్వరశర్మ, రామాలయం అర్చకుడు మధుసూదనాచార్యులు తెలిప